
బైంసా : పూజలు చేస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్


మామడ : పొన్కల్ వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు


కుంటాల : శ్రీకృష్ణ ప్రాచీన మందిరంలో ముక్కోటి ఏకాదశి పూజలు

కనులపండువగా వైకుంఠ ఏకాదశి

ఖానాపూర్, డిసెంబర్ 23 : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ఖానాపూర్‌లోని లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో శనివారం భక్తులు నేత్రపర్వంగా జరుపుకున్నారు. పలు కాలనీల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ద్వారం(ఉత్తరం వైపు) నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ స్థానాచార్యులు శ్రీచక్రపాణి నరసింహ మూర్తి పూజలు చేశారు. మహిళలు శ్రీవిష్ణు సహస్రనామం, భగవద్గీత పారాయణం చేశారు. కాగా పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు.

బైంసాలో..

బైంసా, డిసెంబర్, 23 : ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం బైంసాలోని జ్యూవెల్లరీ మార్కెట్‌లో గల వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ తో పాటు పలువురు పూజలు నిర్వహించారు. ముందుగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సాదుల నారాయణ, నాయకులు వెంగల్‌రావు, మల్లేశ్, బాలాజీ సూత్రావే, దిలీప్, రావుల పోశెట్టి, గౌతం పింగ్లే, వడ్నం శ్రీనివాస్, తూమోళ్ల దత్తాత్రి తదితరులు ఉన్నారు.

నిర్మల్‌లో..

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 23 : నిర్మల్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం వేకువ జామున స్వామి వారిని ఆలయ పరిసరాల్లో ఊరేగించి వైకుంఠ ద్వారం ద్వారా భక్తులకు ప్రవేశం కల్పించారు. నిర్మల్‌తో పాటు చుట్టు పక్కల గ్రామా ల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్ ఏర్పాట్లు చేశారు. పలువురు అధికారులు, నాయకులు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.

నిర్మల్‌అర్బన్ : స్వామి వారిని ఊరేగిస్తున్న భక్తులు

దస్తురాబాద్ : వేంకటేశ్వర స్వామి ఆలయంలో..

కుంటాలలో..

కుంటాల, డిసెంబర్, 23: మండల కేంద్రంలోని శ్రీ కృష్ణ ప్రాచీన దేవాలయంలో శముక్కోటి ఏకాదశిని వైభవంగా నిర్వహించారు. అభిషేకం, తిరుప్పావై పారాయణం, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామా స్తోత్రం, విష్ణు సహస్ర నామ పారాయణం, అనంతరం వైకుంఠ ద్వార దర్శనం జరిపించారు. పూజారి రామానుజా దాస, భక్తులు పాల్గొన్నారు.

మామడలో..

మామడ, డిసెంబర్ 23 : ముక్కోటి ఏకదశి పర్వదినాన్ని శనివారం భక్తులు కనుల పండువగా జరుపుకున్నారు.మండల కేంద్రంతో పాటు పొన్కల్, కొరిటికల్ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్వామి వారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్తర ద్వారం నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, డిసెంబర్ 23 : మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం, నల్లగొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, రేవోజిపేట సీతారామలయంలో భక్తుల సందడి నెలకొంది. భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారు. భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, డిసెంబర్ 23 : ముక్కోటి ఏకాదశిని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వడ్యాల్ గ్రామంలోని శ్రీరాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మణ చాందలోని అష్టభుజ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామి వారి పల్లకీని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఎంపీపీ అడ్వాల పద్మ, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, నాయకులు అడ్వాల రమేశ్, ఈటెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలను రీషెడ్యూల్ చేయాలి

కడెం, డిసెంబర్ 23: సర్కారు ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను తిరిగి రీ షెడ్యూల్ చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేశ్ నాయక్ కోరారు. శనివారం కడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయుల సమస్యలను తీర్చాలన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భిక్షపతి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, ఆత్రం కేశవ్, నాయకులు సందీప్, చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు బుసరా బీట్ బంద్

బైంసా, డిసెంబర్ 23 : బైంసాలో క్రిస్మస్, బాక్సింగ్ డే సందర్భంగా 25, 26 తేదీల్లో బుసరా బీట్ బంద్ ఉంటుందని మార్కెట్ కార్యదర్శి అడెల్లు పేర్కొన్నారు. రైతులు, కమిషన్ ఏజెంట్లు వారు, ఖరీదుదారులు సహకరించాలని కోరారు.

PUBLIC NOTICE

All the general public here by informed that **Smt. Dharmakkolla Laxmi W/o. Chinna Bhumanna, Occ: Agriculture R/o. H.No.5-73, Lokeshwaram Village & Mandal Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the part of open plce in Sy.No. 603, admeasuring 2172.00 Sq.feet =241.33 Sq.yards =201.77 Sq.meters situated at Lokesh waram Village & G.P., R/M Lokeshwaram, Dist. Nirmal, Telangana State which is bounded by East: Open place in Sy.No. 602/^A of Mohinoddin, West: Open place in Sy.No.603 of gangadhar, North: remaining part of open place in Sy.No.603 purchased by L.Manohar Rao and South: Road and Open place in Sy.No.604/^B of Modam Lasmakka. At present **Smt. Dharmakkolla Laxmi W/o. Chinna Bhumanna** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within 5 days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
H. No. 1-3-458, Road No 2. Shastri nagar
Dist. Nirmal , Cell: No 99592 98938

PUBLIC NOTICE

All the general public here by informed that **Sri. Dharwadi Kapil S/o. Saidulu, Occ: Business, R/o.4-25/1, Lokeshwaram Village & Mandal Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open place (Non-agriculture) in Sy.No. 858/ఆ extent of Ac. 0.24gts situated at Lokesh waram Village & G.P., R/M Lokeshwaram, Dist. Nirmal, Telangana State which is bounded by East : Road, West: agriculture land of Santennolla Pothanna, North: Agriculture land of Santennolla Gangaram and South: Road. At present **Sri.Dharwadi Kapil S/o. Saidulu** in intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within 5 days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
H. No. 1-3-458, Road No 2. Shastri nagar
Dist. Nirmal , Cell: No 99592 98938

వాసవిలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

పాఠశాలల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 23 : నిర్మల్‌లోని పలు ప్రైవేటు పాఠశాలలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవి కిడ్స్, ఉన్నత పాఠశాల, వశిష్ట ఈ టెక్నో పాఠశాల, శాంతినికేతన్, రవి, వేదం పాఠశాల, భాష్యం పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు కిర్మిస్, శాంతాక్లాజ్ వేషధారణతో ఆకట్టుకున్నారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు తదితరులున్నారు.

పాఠశాలకు ఎన్ఆర్ఐ సామగ్రి విరాళం

ధని ప్రాథమిక పాఠశాలకు సామగ్రిని అందజేస్తున్న నాయకులు

సారంగాపూర్, డిశంబర్ 23 : మండంలోని ధని ప్రాథమిక పాఠశాలకు ఎన్ఆర్ఐ అరుణ్ జ్యోతి రూ. లక్షా 50వేల విలువైన సామగ్రిని విరాళంగా అందజేశారు. శనివారం ధని గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆమె మేనమామ, గ్రామ మాజీ సర్పంచ్ వడ్డె రాజేందర్ రెడ్డి సామగ్రిని పాఠశాలకు అందజే శారు. సర్పంచ్ ఒలకరి లక్ష్మీచిన్నయ్య, హెచ్ఎం సలోమి కరుణ, గ్రామ మాజీ సర్పంచ్ మంతెన గంగారెడ్డి, కర్పె విలాస్, కొప్పుల శ్రీనివాస్, శ్యామ్ కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

దస్తురాబాద్ : రైతు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దస్తురాబాద్, డిసెంబర్ 23 : జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గొడిసెర్యాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శనివారం పంట పొలాల బాట పట్టారు. వివిధ రకాల పంటలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న కొండ్ర వెంకటేశ్ పంట పొలం వద్దకు వెళ్లి సాగు విధానాలను పరిశీలించారు. రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు దంపతులను ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు వెంకట్రాజం, విజయ్ కుమార్, రాజమణి, రాధిక, రైతులు మల్లేశ్, సుధాకర్, మునీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, డిసెంబర్ 23 : మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర ట్రాక్టర్స్ ఇంజినీర్ సమీర్ తిరుపతి రెడ్డి వ్యవసాయంలో నూతనంగా వస్తున్న యాంత్రికీకరణపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి, రైతులతో కలిసి కేక్ కట్ చేసిరైతు దినోత్సవాన్ని జరిపారు. రైతులు పాల్గొన్నారు.

ముధోల్‌లో..

ముధోల్, డిసెంబర్ 23 : ముధోల్‌లోని అక్షర పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు రైతుల వేషధారణతో ప్రదర్శనలు ఇచ్చారు. డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ పంటలు సాగును వివరించారు.

కుంటాలలో..

కుంటాల, డిసెంబర్ 23 : మండలంలోని ఆయా గ్రామాల్లో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కల్లూర్‌లోని వాసవి ఉన్నత పాఠశాలతోపాటు తదితర విద్యాసంస్థల్లో రైతు దినోత్సవాన్ని జరుపుకున్నారు. వాసవి విద్యా సంస్థల చైర్మన్ లోలం శ్యాంసుందర్, జానకీరావ్ పాల్గొన్నారు.

నో బ్యాగ్ డే

బైంసా, డిసెంబర్ 23 : బైంసాలోని సరస్వతీ శిశు మందిర్ సుభద్ర వాటిక పాఠశాలలో నాల్గో శనివారం సందర్భంగా నో బ్యాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం దేవేందర్ మాట్లాడుతూ పిల్లలకు పుస్తకాల భారం, చదువు ఒత్తిడిని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.

పాఠశాలలో సీపీఆర్‌పై శిక్షణ

బైంసాటౌన్, డిసెంబర్ 23 : కామోల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం గురుకృపా వొకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల అధ్యాపకుడు అల్లకొండ నరేశ్ గౌడ్ సీపీఆర్ చేసే విధానాన్ని వివరించారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం బీ శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు ఎం సుభాష్, నర్సయ్య, సీమతాయి, కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 23 : నిర్మల్ పట్టణంలోని దివ్యనగర్ కాలనీకి చెందిన వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ ఎస్ఐ శంకర్ తెలిపారు. స్థానికులు పోలీసుల కథనం మేరకు దివ్యనగర్ కాలనీకి చెందిన సురేశ్ (47) మంచిర్యాల చౌరస్తాలోని ఓ బేకరి నడుపుతున్నాడు. కొన్ని రోజులుగా ఈయన అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. శనివారం ఆయన మాలాధారణ వేసిన సన్ని ధానంలోనే పూజలు నిర్వహించిన అనంతరం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అనారోగ్యం వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు కుటంబీకులకు వాయిస్ మెస్సేజ్ పంపి బలవన్మరణానికి పాల్పడ్డాడు. సురేశ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని పోలీసులు కేసు నమోదు చేశారు.

కల్లూర్‌లో వైన్ షాపులో చోరీ

వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీం

కుంటాల, డిసెంబర్ 23 : మండలంలోని కల్లూర్ గ్రామ శివారులోని శ్రీ సాయి లక్ష్మి మద్యం షాపులో శుక్రవారం అర్ధరాత్రి తాళాలు పగలగొట్టి రూ. 91,800లు విలువ గల మద్యం బాటిళ్లను దొంగ తనం చేసినట్టు మద్యం షాపు నిర్వాహకులు తెలి పారు. సమాచారం అందు కున్న బైంసా రూరల్ సీఐ నైలు, ఎస్ఐ హన్మండ్లు ఘటనా స్థలానికి చేరుకొని స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం షాపును సందర్శించి వివరాలు సేకరిం చారు. కేసు నమోదు చేసి ఇప్పటికే నిందితుల కోసం గాలిస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

పనుల ప్రణాళిక రూపొందించాలి

లక్ష్మణచాంద, డిసెంబర్ 23 : గ్రామ అవసరాలకు అనుగుణంగా ఉపాధి హామీ కార్యక్రమంలో చేపట్టనున్న పనుల ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవో శేఖర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ గ్రామ సభలో పాల్గొ న్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్వాజీ హైమావతి, ఏపీవో ప్రమీల, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టుకున్న సీసీఎస్ పోలీసులు

బైంసా, డిసెంబర్ 23 : ఆగని రేషన్ బియ్యం దందా అనే శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. బైంసాలోని కుభీర్ చౌరస్తాలో గల ఎండీ జాకీర్ దుకాణంలో నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని శనివారం సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. ఆయా ప్రాంతాల నుంచి తక్కువ ధరకు సేకరించిన 14 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచడంతో సీసీఎస్ సీఐ మల్లేశ్, పోలీసు సిబ్బంది పట్టుకొని పట్టణ పోలీసులకు అప్పగించారు. ఈ బియ్యాన్ని పోలీసులు రెవెన్యూ అధికారులకు అందజేశారు.

ఓ కుటుంబం గ్రామ బహిష్కరణ

లోకేశ్వరం, డిసెంబర్, 23 : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం పిప్రి గ్రామంలో ఓ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేసిన ఘటన సంచలనం రేపింది. గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు నరేశ్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి, కదల్లేని స్థితిలో ఉన్నాడు. ఏటా గ్రామాభివృద్ధి కమిటీకి చెల్లించే డబ్బులు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో సకాలంలో చెల్లించలేదు. దీంతో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. తాము తీసుకోబోయే చర్యలకు బాధ్యత వహిస్తానని ఒక వ్యక్తిని జామీనుగా ఇవ్వాలని వారు సూచించినట్లు చెప్పారు. దీనికి నరేశ్ గౌడ్ ఒప్పుకోలేదు. దీంతో నరేశ్ గౌడ్ కుటుంబాన్ని గ్రామం నుంచి బహిష్కరించారు. నరేశ్ గౌడ్ కల్లు దుకాణంలో కల్లు కొనొద్దని, ఆయన భార్య కిరాణా దుకాణంలో గ్రామస్తులెవరూ సరుకులు కొనొద్దని ప్రకటించారు. నిబంధనలు అతిక్రమిస్తే రూ. 50 వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు అందిందని, విచారణ జరుపుతున్నామని ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. నరేశ్ గౌడ్ కుటుంబాన్ని గ్రామం నుంచి బహిష్కరించలేదని వీడీసీ సభ్యులు తెలిపారు.

బీమాతో కుటుంబానికి ధీమా

తానూర్, డిసెంబర్ 23 : ప్రతి ఒక్కరూ పొదుపుతో పాటు బీమాను తప్పకుండా చేసుకోవాలని కోఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ శిందే పేర్కొన్నారు. శనివారం మండలంలోని బెల్‌తరోడ గ్రామంలో బ్యాంకు ఖాతాదారులకు బీమాతో కుటుంబాలకు జరిగే లాభాలపై అవగాహన కల్పించారు.

గీతా జయంతి

దస్తురాబాద్, డిసెంబర్ 23 : మండల కేంద్రంలోని గీతా ఆశ్రమంలో శనివారం గీత జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఆలయం ఎదుట జెండాను ఆవిష్కరించారు. భగవద్గీత పారాయణం, యజ్ఞం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

జెండాను ఆవిష్కరిస్తున్న భక్తులు

ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతల స్వీకరణ

ఇన్‌చార్జి ఎంపీపీని సన్మానిస్తున్న నాయకులు

లోకేశ్వరం, డిసెంబర్ 23 : ఎంపీపీ బాయమోల్ల లలిత అనారోగ్యం బారిన పడడంతో వైస్ ఎంపీపీ మామిడి నారాయణ రెడ్డి ఇన్‌చార్జి ఎంపీపీగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, సింగిల్ విండో చైర్మన్ రత్నాకర్ రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్ రావు, ఎంపీటీసీ సాయరెడ్డి, కపిల్, సుదర్శన్ రెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

వసతులను సద్వినియోగం చేసుకోవాలి

హైమాస్ట్ లైట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పైజాన్ ఖాన్

కుంటాల, డిసెంబర్ 23 : రూర్బన్ పథకం కింద ప్రభుత్వ అందిస్తున్న మౌలిక వసతులు, సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పైజాన్ ఖాన్ సూచించారు. శనివారం ఆయన పెంచికల్‌పాడ్, విఠాపూర్, వెంకూర్, కల్లూర్, అందకూర్, తదితర గ్రామాల్లో రూర్బన్ పథకం కింద చేపట్టిన హైమాస్ట్ లైట్లు, అంగన్‌వాడీ కేంద్రం, స్మార్ట్ తరగతి గదులు, పౌర సేవా కేంద్రాలను పరిశీలించారు. డీఈ సురేశ్, డీపీఆర్‌ఈ శంకరయ్య, ఎంపీపీ అప్క గజ్జారాం, డీఆర్‌డీఏ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఆర్పీ గంగాధర్, ఎంపీవో రహీం, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

పూజలు నిర్వహిస్తున్న గురుస్వామి

కుంటాల, డిసెంబర్ 23 : మండల కేంద్రంలో 25వ అయ్యప్ప మాలధారణ గురుస్వామి జక్కని గజేందర్ ఆధ్వర్యంలో మహా పడిపూజ వైభవంగా జరిగింది. వేద పండితులు గురుమంచి చంద్రశేఖర శర్మ చేతుల మీదుగా అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం, ఇతర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.

గుర్తింపు కార్డు ఉంటేనే ఉచిత ప్రయాణం

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 23 : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు గుర్తింపు కార్డు ఉంటెనే ఉచితంగా ప్రయాణించే సదుపాయం ఉంటుందని నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించే మహిళలు ఆదార్, ఓటర్, రేషన్ కార్డు, బ్యాంకు పాసు బుక్కు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన గుర్తింపు కార్డులను కండక్టర్లకు చూపించాలని సూచించారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించే వారు ఆ బస్సులకు సంబంధించి స్టాప్‌లు లేని ప్రదేశాల్లో బస్సులను ఆపాలని డ్రైవర్లపై ఒత్తిడి తెస్తున్నారని, ఇది పద్ధతి కాదని పేర్కొన్నారు. ఇందుకోసం పల్లెవెలుగు బస్సులు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఆర్టీసీ బస్సు ప్రారంభం

సోన్, డిసెంబర్ 23 : నిర్మల్ మండలం ముజ్గి గ్రామానికి శనివారం నిర్మల్ ఆర్టీసీ పరిధిలోని బస్సు సౌకర్యం కల్పించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఇటీవల డీఎం ప్రతిమారెడ్డికి కలిసి వినతిపత్రం అందించడంతో ఆమె స్పందించి ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. నాయకులు ఎంబడి గంగాధర్, బద్దం లింగారెడ్డి, గుమ్ముల రవి, సాయన్న, చిన్న గంగాధర్, సంతోష్, తోట రాజేందర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

బైంసాటౌన్, డిసెంబర్ 23 : దేగాం గ్రామంలో సాయిబాబా ఆలయ 11వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పలు రకాల పుష్పాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. సాయి నామ సంకీర్తనలు నిర్వహించారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు.

క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

ఎడ్‌బిడ్‌లో దుస్తులను అందజేస్తున్న తహసీల్దార్

ముధోల్, డిసెంబర్ 23 : మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం తరపున నోడల్ ఆఫీసర్ అతిఖొద్దీన్ క్రైస్తవులకు దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం బట్టల పంపిణీ చేసినట్లు తెలిపారు. దీంతో పాటు వారికి విందు భోజనాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎంపీడీవో సురేశ్ బాబు, ఆర్ఐ నారాయణతో పాటు పాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్టకు చర్యలు

పెంబి, డిసెంబర్ 23 : అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్టకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రెవెన్యూ డివిజన్ అధికారి రత్నకల్యాణి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో తహసీల్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. మండలంలోని అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన వివరాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టు బడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పల్సి పాఠశాల ఘటనపై విచారణకు ఆదేశం

కుభీర్, డిసెంబర్ 23 : నిర్మల్ జిల్లా కుభీర్ మండలం పల్సిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పట్ల పీఈటీ అసభ్యంగా ప్రవర్తించాడనే ఆరోపణల నేపథ్యంలో డీఈవో విచారణకు ఆదేశించారు. ఈ మేరకు సదరు ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కాగా, ఉపాధ్యాయుడి తీరుపై పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు గొడవకు దిగారు. హెచ్ఎం సురేశ్‌కు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎంఈవో చంద్రకాంత్ పాఠశాలకు చేరుకున్నారు. కాగా, డీఈవో రవీందర్‌రెడ్డిని ఫోన్‌లో సంప్ర దించగా.. పాఠశాలలో జరిగిన ఘటన తన దృష్టికి వచ్చిందని, సోమవారం తమ శాఖ అధికారితో విచారణకు ఆదేశించామని చెప్పారు.